17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 8 మార్చి 2024 | పేజీలు : 9


## పార్టీ బలోపేతానికి కృషి చేయండి



### షాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి

షాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 07) : ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించారు. గురువారం నాడు షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేకర్ గురువారం నాడు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ చంద్రశేకర్‌తో మాట్లాడుతూ... మిగతా 2లో

### చెరువులు, ప్రభుత్వ భూములు...

## కబ్జా కాకుండా చూడాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి 07) : జిల్లా పరిధిలో ఉన్న చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. మిగతా 2లో

### రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో

## బిజెపిదే విజయం

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 07): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించి తీరుతుందని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మిగతా 2లో




# 15 వందలు మించి ఓటర్లు ఉంటే... సహాయక పోలింగ్ కేంద్రం



## - ఏర్పాటు విధానాన్ని వెల్లడించిన అధనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి 07) : జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో అదనపు (స్థానిక సంస్థలు) కలెక్టర్ ప్రతిమ సింగ్ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే వాటికి సంబంధించి సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరుగుతుంది అని పార్టీల వారికి వివరించారు. ప్రతిపాదించిన సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల లొకేషన్ల మార్పు వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ పోలింగ్ కేంద్రాల పై ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తెలియజేయవలసిందిగా కోరారు. ఎటువంటి మార్పులు లేని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బీఎస్పీ,ఎంఐఎం, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ మార్చి 7 : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో దాదావు గత 40 సం. లుగా స్వీపర్ గా పని చేస్తున్న రాములు తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా గురువారం సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరామ్ సిబ్బందితో వెళ్లి పరామర్శించారు. అలాగే మానవతా దృఎక్పథంతో పోలీసులు అందరూ కలిసి రాములుకు రూ .45,000/-లు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, శివ కుమార్, శ్రీశైలం, ప్రతాప్, వుష్ప లత, ప్రభాకర్, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 07): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో శివ స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుభిక్షంగా ఉండి సిరి సంపదలతో అభివృద్ధి కావాలని భగవంతుడిని కోరారు. శివ స్వాములు చేసిన 41రోజుల దీక్ష ఫలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకాల దాస్, మంకాల కరుణాకర్ రెడ్డి, పెద్దిగారి శ్రీకాంత్ ,లిక్కి వెంకటరెడ్డి, భరత్ రెడ్డి ,సాయి సంజు,మహేందర్ ,మహేష్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

***మొదటిపేజీ తరువాయి...*** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, నియోజకవర్గంలోని ఎవ్వరి పరిధిలో వారు పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలను, నాయకులను సమన్వయ పరుస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేకర్‌తో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆస్తి పన్ను వసూలుకు సహకరించాలి

## కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 07) : ప్రజలు తమ ఆస్తి పన్నును చెల్లించి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర ప్రజలను కోరారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని వివిధ వార్డులలో ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను కమిషనర్ శరత్‌చంద్ర స్వయంగా పరిశీలించారు. కార్పోరేషన్ పరిధిలోని 7వ వార్డు, 18 వ వార్డులలో కమిషనర్ పర్యటించి ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలు తమ ఆస్తి పన్నులను చెల్లించేందుకు మంచి అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఈ మేరకు అందరూ ఆస్తి పన్నును చెల్లించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లు సద్వినియోగించుకోవాలి : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 07) : సీఎం సహాయ నిధి పేద ప్రజలకు అందేలా తమ వంతు చొరవ చూపుతానని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. గురువారం కోకాపేట్ గ్రామానికి చెందిన మంగళ కృష్ణకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.52 వేల చెక్కును కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జీ.శివారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, ప్రభుత్వ భూములు... కబ్జా కాకుండా చూడాలి

***మొదటిపేజీ తరువాయి...*** గురువారం నాడు కలెక్టరేట్‌లో కందుకూర్ డివిజన్ పరిధిలోని ఆర్డీఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని చెరువులు కబ్జాలకు గురి కాకుండా ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తించాలని తెలిపారు. ఆక్రమణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే పోలీసు వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మనపైనే ఉందని అన్నారు. చెరువులను జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ రాతి కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురు కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. క్షేత్రస్థాయిలో పశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు అందరు సమిష్టిగా పని చేయాలని, అప్పుడే జిల్లాలోని ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జాలకు గురి కాకుండా కాపాడగలమని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రతిమ సింగ్, ఆర్డీఓ సురజ్ కుమార్, తహశీల్దారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సర్వేల్యాండ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిదే విజయం






***మొదటిపేజీ తరువాయి...*** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు, బిఎంసి కార్పొరేటర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాముల తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో సిహెచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు చేసిన సంక్షేమ ఫలాలే బిజెపిని గెలిపిస్తాయని అన్నారు. ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సీటును భారీ మెజార్టీతో నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాములు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధంగా అయితే ప్రతి ఒక్కరూ పని చేశారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కృషి చేయాలని కేంద్రం చేపట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయవలసిందిగా కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొదటిసారి విచ్చేసిన సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కార్పొరేటర్లు టీ. శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, లక్ష్మారెడ్డి, శ్రీశైలం చారి, వీర కర్ణ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బిజెపి నేతలు వేణు గౌడ్, శూరకర్ణా రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం సంపత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రవి, కళ్లెం లక్ష్మారెడ్డి, శివారెడ్డి, జయ ప్రభాకర్, నాగార్జున బాబు, మంగపతి, జంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవా... శంభోశంకర










## ఆహ్లాదం... ఆద్మాత్మికం... కేసరిగిరి (కీసరగుట్ట) క్షేత్రం



కీసర,మేజర్‌న్యూస్‌ః చక్కటి ఆహ్లాదకర వాతావరణం...చూటు ఎత్తైన కోండలు...పచ్చని చెట్ల పోదలు... పక్షుల కిలకిల రాగాలు... తమ అందాలను ఆవిష్కరిస్తూ మెరిసే దృశ్యాల మధ్య పచ్చని చెట్ల నుంచి వచ్చే పరిశుభ్రమైన గాలిని పీల్చుకుంటూ మరో వైపు దైవస్మరణ చేసుకుంటూ కాసేపు అన్ని మరిచి కాలక్షేపం చేయాలంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఈ దృశ్యాలన్ని నగర ప్రాంతానికి అత్యంత చేరువలో ఉన్న సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్టలో సందర్శకులను ఇట్టే ఆక్కట్టుకుంటాయి. ప్రతి నిత్యము కాలుష్యపు కోరల్లో సతమతమయ్యే నగర జీవికి ఒకొంత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే కీసరగుట్ట సందర్శకులను ఒక మదురానుభూతిని మిగులుస్తుంది. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చే భక్తులకు, యాత్రికులకు ఇక్కడి చారిత్రాత్మక, సాంస్కృతిక వైభవానికి నిలిచింది.

ఉమ్మడి రంగారెడ్డిలోనే అతి పూరతనమైన శైవక్షే త్రంగా పేరొందిన కీసరగుట్ట దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలతో సమానంగా వెలుగొందుతుంది. ఈ క్షేత్రంలో కోలువైన శ్రీరామలింగేశ్వర స్వామి ప్రతియేటా మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని భక్తులచే ప్రత్యేక పూజ లందు కుంటున్నాడు. లక్షలాది మంది భక్తులు, విఐపీలు, రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకుం టారు. ఆలయం పశ్చిమాభి ముఖంగా ఉండటం ఇక్కడి విశేషం. స్వామివారికి కుడి వైపున భవాని అమ్మవారు, ఎడమవైపున శివదుర్గ అమ్మవారు, విఘ్నేశ్వరుడు కోలువయ్యారు.

**కేసరిగిరి (కీసరగుట్ట పురాణం ప్రకారం స్థలకథ)...**

ద్వాపర యుగంలో రావణుని సంహరించడం అనంతరం సీతా సమేతంగా ఆయోద్యా నగరానికి బయలుదేరిన శ్రీ రాముడు బ్రహ్మహత్యా పాపాన్ని పోగోట్టుకునేందుకు మహర్షుల సూచన మేరకు పలు ప్రాంతాల్లో శివలింగ ప్రతిష్ఠ చేయ సంకల్పించాడు. అలా ఈ ప్రాంతం గుండా తన పరిహారంతో వెలుతున్న రాముడు ఇక్కడి ప్రకృతిని చూసి అనందించి శివలింగ ప్రతిష్ఠ చేయదలిచి మహర్షులను కోరాడు. వారు సంతోషించి సుముర్తము నిర్ణయించారు. కాశీ క్షేత్రమునకు వెళ్లి గొప్ప శివలింగమును తేవాల్సిందిగా హనుమంతున్ని శ్రీరాముడు ఆజ్ఞాపించాడు. కాశీకి వెళ్లిన హనుమండికి ఈశ్వరుడు నూటోక్క శివలింగాల రూపంలో కనిపించాడు. దీంతో హనుమంతుడు అన్ని శివలింగాలను తీసుకుని ఆకాశమార్గమున బయలుదేరాడు. ఇక్కడ మహర్షులు నిర్ణయించిన ముహూర్తం సమిపిస్తుంది కాని హనుమంతుడు రాలేదు. వెంటనే శ్రీరాముడు ఈశ్వరుడిని ప్రార్థించగా ప్రత్యక్షమైన శివలింగ రూపమును ధరించి కోలువైన్నాడు. అలా ఆ శివలింగానికి రామలింగ్శేర స్వామి అనే పేరువచ్చింది. అనంతరం శివలింగాలతో వచ్చిన హనుమంతుడు వీటిలో కావాల్సినవి ప్రతిష్ఠించండి స్వామి మిగిలినవి కాశీలో ఉంచి రాగలను అని అన్నాడు. శ్రీరాముడు జరిగిన కథని హనుమంతుడికి వివరిస్తాడు. తాను చేసిన పని శ్రీరాముడికి ఉపయోగపడక పోవడంతో ఆగ్రహించిన హనుమంతుడు 101లింగాలను విసిరివేయగా పరిసర ప్రాంతాలలో చెల్లాచెదురుగా పడినాయని విశ్వసిస్తారు. అప్పుడు హనుమంతుని పేరుమీద కేసరిగిరిగా ప్రసిద్ధి చెందుతుందని శ్రీరాముడు వరమిచ్చాడు. శాంతించిన హనుమంతుడు విసిరిన శివలింగాలలో ఒక దానికి శ్రీస్వామి వారి వామభాగంలో ప్రతిష్ఠించాడు. అదే మారుతి కాశివిశ్వేశ్వరాలయం.



**కీసరగుట్టలో సందర్శనీయ స్థలాలు....**

- ప్రధాన ఆలయానికి పక్క సీతమ్మ వారు పూజించి తరించిన సీతమ్మ గృహ
కాశి నుండి తెచ్చన ఆంజనేయుడు ఆగ్రహానికి గురై తోకతో విసిరేయగా చెల్లాచెదురుగా పడి ఉన్న శివలింగాలు గుట్టపై ఆలయానికి ఎదురుగా దర్శనమిస్తాయి.
- ఆంజనేయ స్వామి తీసుకువచ్చిన నూటొక్క లింగాలలో ఒక్క లింగాన్ని శ్రీరాముడు ఆలయానికి వామభాగాన ప్రతిష్ఠించాడు దానినే శ్రీమారుతి కాశీ విశ్వేశ్వరాలయంగా పిలుస్తున్నారు.
- ఆలయానికి పక్కన అక్కన మాదన్నలు నిర్మించిన ఆలయం, దాని వెనుకాలే ఏకశిలా విజయస్థూపం కనిస్తుంది. దీనిపై మత్య, కూర్మ, వరహ గణపతి, కేసరి ఆంజనేయ విగ్రహాలున్నాయి.
- ఆలయానికి వెళ్లే దారిలో పురావస్తు తవ్వకాలల్లో బయటపడిన కట్టడాలు.
- ప్రధాన గుట్ట దిగువ భాగాన ఉన్న మరో గుట్టపై గయుడు వేట కోసం వచ్చి
- శుక్రాచార్చున్ని కూమార్తే దేవసేనను రక్షించిన మూడుభావులు కనిపిస్తాయి.
- సీతమ్మ గృహకు వెళ్లే దారిలో కుడివైపున విఘ్నేశ్వరుడు, శివలింగం, తెల్లతామర కోలను పక్కన శివలింగం, నంది ఒకేచోట దర్శనమిస్తాయి.
- తామరకోలను నుంచి దర్శనం వచ్చే దిగువ భాగంలో శ్రీరామ పాదాలు కన్పిస్తాయి.
- మరోచోట చతురస్రాకారపు చామిడిలో శివలింగం, తామర కోలను మధ్య రాతి స్థంభాలతో కట్టిన చతురస్రాకారపు గర్భాలయంలో శివలింగం కనిపిస్తుంది.

# కొడంగల్ సీఐగా ఎన్.శ్రీధర్ రెడ్డి

- ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసిన కొత్త సీఐ శ్రీధర్ రెడ్డి



కొడంగల్,మేజర్‌న్యూస్ (మార్చి 07): కొడంగల్ సీఐగా ఎన్.శ్రీధర్ రెడ్డి గురువారం కొడంగల్‌లోని సీఐ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు కొడంగల్ సీఐగా పని చేసిన ఎ.రాములు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని తప్పాచపుత్ర పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్లో సీఐగా పని చేస్తున్న శ్రీధర్ రెడ్డి కొడంగల్ సీఐగా నియమించారు.ఈ సందర్భంగా కొత్త సీఐ శ్రీధర్ రెడ్డికి పలువురు రాజకీయ నాయకులు,పోలిస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**★ఎస్పీ కోటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొడంగల్ కొత్త సీఐ ఎన్.శ్రీధర్ రెడ్డి....**



వికారాబాద్ జిల్లా కొడంగల్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ (సీఐ)గా బాధ్యతలు చే పట్టిన ఎన్.శ్రీధర్ రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని మార్యదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# తాండూరు గోశాల నూతన అధ్యక్షుడుగా బాల్ రెడ్డి

- ఉత్కంఠంగా సాగిన ఎన్నిక



కొత్త అధ్యక్షునిగా ఎన్నికైన బాల్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 07)ః

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గోశాల సేవాసమితికి నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. గోశాలలో బుదవారం రాత్రి ఈ ఎన్నిక జరిగింది.మెజార్టీ సభ్యులు కలసి కొత్త వారిని ఎన్నుకున్నారు.గోశాల నూతన అధ్యక్షునిగా సాయిపూర్ కు చెందిన బాల్ రెడ్డినీ,ప్రధాన కార్యదర్శిగా కిరణ్,క్యాషియర్‌గా మన్మోహన్ సారడాను ఎన్నుకున్నారు.ఇప్పుడు కొత్తగా అధ్యక్షునిగా ఎన్నికైన బాల్ రెడ్డి గతంలో కూడా అంటే 2017 సంవత్సరం ప్రాంతంలో కుడా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు రెండవసారి కూడా బాల్ రెడ్డినీ ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలు ఒక దశలో ఉత్కంఠ స్థాయికి వచ్చాయి.ప్రస్తుత అధ్యక్షునిగా ఉన్న చెన్నారం గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి మరోసారి అధ్యక్షునిగా ఎన్నిక కావడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసిన ఆయన జిమ్మిక్కులు నడువలేదు.గోశాల సేవాసమితి కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా కొత్త వారిని ఎన్నుకున్నారు.ఇదిలా ఉండగా గోశాలలో ఒక్కరిద్దరు చేసిన అక్రమాల గురించి ఇటీవలనే సూర్యదిన పత్రికలో నిర్భయంగా వార్త రాసిన సంగతి తెలిసిందే.

# కుమ్మరికుంట తండా ప్రాథమిక పాఠశాలను అకస్మిక తనిఖీ



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 07)ః

దోమ మండల పరిధిలోని కుమ్మరికుంట తండా ప్రాథమిక పాఠశాలను దోమ మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వెంకట్ కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లాల్య నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిసరాలను పలు రిజిస్ట్రార్లు పరిశీలించారు. అనంతరం విద్యార్థులను తెలుగు ఇంగ్లీషు గణితంకి సంబంధించిన పలు సామర్థ్యాలను విద్యార్థులతో చేయించి పరిశీలించారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ వర్క్ షీట్స్‌ను పరిశీలించి విద్యార్థులతో చదివించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన పలు అంశాలకు సంబంధించిన భోధనోపకరణలు టీఎల్ఎమ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మరింత చురుకుగా చదివేలా విద్యార్థులను ఉపాధ్యాయులు అన్నివిధాల ప్రోత్సహించి తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయుడు రవిని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీ రెడ్యా నాయక్, ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

**-శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం**

**-దోకూరి ప్రభాకర్‌రెడ్డి కాసు శ్రీనివాస్‌రెడ్డి భక్తులకు అన్నదాన వితరణ**

**-కళ్యాణానికి తరలి వచ్చిన వేలాది భక్తులు**









తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 07) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ సమీపంలోని దేవుని గుట్టపై స్వయభూగా వెలసిన శ్రీవేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అథితులుగా హాజరయ్యారు. వెల్‌జాల్ గ్రామ నైరుతి భాగంలో వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మినరసింహ స్వామి దేవాలయాన్ని ఆలయ దర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి తన స్వంత డబ్బులతో ఆలయ పనులు ప్రారంభించగా నేడు దాతల సహకారంతో 5కోట్లలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆలయ దర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి తెలిపారు. ఆలయ అభివృద్ధికి 1లక్షా 116 రూపాయలు విరాళంగా ఇచ్చిన శ్రీనివాస్‌యాదవ్ స్వామి వారి కళ్యాణంలో మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్‌యాదవ్ దంపతులు కూర్చోని కళ్యాణం నిర్వహించారు. గత మూడ రోజులుగా కొనసాగుతున్న బ్రహోత్సవాలకు వస్తున్న భక్తులకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యాక్షులు దోకూరి ప్రబాకర్‌రెడ్డి, శతాబ్ది టౌన్‌షిప్ చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి కళ్యాణానికి స్థానిక భక్తులతో పాటు వివిధ మండలాల, గ్రామాలనుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. తలకొంపల్లి జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మిషన్ భగీరత చైర్మెన్ ఉప్పల వెంకటేష్ స్వామివారి కళ్యాణంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, వెల్జాల్ మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, అశోక్‌గుప్త, అన్న దాత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి దంపతులు, కాసు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, తిరుపత్‌రెడ్డి, ఎంపీటీసీ అంబాజీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి, విష్ణువర్ధన్‌యాదవ్, మాజీ ఉప్ప సర్పంచ్ లు అజిజ్, నర్సింహ, రైతు బంధు అధ్యక్షుడు నరేందర్ గౌడ్, వెంకట్‌రెడ్డి, గణేష్, తూర్పు శ్రీను, రాజు, రాఘవేందర్, శేఖర్, విజయ్, చర్ల వెంకటరెడ్డి, పొద్దుటూరు అశోక్, యెన్నం వెంకటరెడ్డి, గోపాల కృష్ణ, చెన్నయ్య, విజయ్ కుమార్, గోవర్ధన్, సుధాకర్, మురళి, దశరథం, శ్రీను, శేఖర్, విజయ్, కృష్ణయ్య, నర్సింహ, గోవర్ధన్, రాజు, రమేష్, అశోక్, రవి, బుచ్చయ య్య, రాఘవేందర్, గ్రామస్థులు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమాజపు పునాది..

## ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ జి ఉమారాణి





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 07): మహిళ సమాజపు పునాది అని స్త్రీ, తల్లి, భార్య, అక్క, చెల్లి, మొదలైన పాత్రల్లో జీవిస్తూ సమాజానికి పునాదిగా నిలుస్తుందని ప్రముఖ హైకోర్టు న్యాయవాది జీ. ఉమారాణి అన్నారు. మహేశ్వర నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ దావుత్ ఖాన్ గూడ లోనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బందితోపాటు ప్రిన్సిపాల్ ఎస్.రాధిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ జి ఉమారాణి హాజరై, ఆమె ప్రసంగిస్తూ.... విద్యార్థులకు మహిళా సాధికారత వివిధ రకాల కోర్సు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక విద్యార్థులకు షీ టీం విధులను విద్యార్థులకు వివిధ రకాల న్యాయపరమైన సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2024-25 అకాడమిక్ ప్రచార బ్యానర్ ను విడుదల చేశారు. అదేవిధంగా ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన ఎకనామిక్స్ ఒకరోజు జాతీయ సదస్సులో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులను కూడా ఆమె అభినందించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ లెక్చరర్లకు సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జి ఉమారాణి న్యాయవాదిని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి అనిల్ కుమార్, లెక్చరర్లు డాక్టర్ అబ్రహం చందోజీ రావు, డాక్టర్ కరిముల్లా, డాక్టర్ కిరణ్మై, రామ్ గోపాల్ రెడ్డి, కృష్ణవేణి,తనుజ, రాజేశ్వరి, సుస్మిత, శ్రీనివాసులు, సురేష్, వెంకన్న, బోధనేతర సిబ్బంది, ఆనంద్, దీప కళ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి7): మహాశివ రాత్రి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరాఆలయంలో గణపతిపూజ, పూణ్యా హావచనము ధ్వజారోహణ పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లే కుమర్,ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆలయ డైరెక్టర్లు ఎం రాజేష్,కె జగన్, ఏ రాజేష్, ఏ సాయిలు,ఎస్ కన్నయ్య,కె శ్రీశైలం,మాజీ ఆలయ కమిటీ చైర్మన్‌లు కూన యాదయ్య, ఈశ్వర్,మునగాపాటి నవీన్,కాకి కుమార్, సుధీర్‌గౌడ్,నాయకులు ఆనందం, పూర్ణచంద్రరెడ్డి, సూర్యనారాయణ, ఏకలవ్వ,జంగయ్య, సత్యానారయణ, పరమేష్, మాక్కజీ,బిక్షపతి, సత్తయ్య, అశోక్, శ్రావణ్, మల్లేష్,రాజు, యాదయ్యగౌడ్, కటికల మైసయ్య,శ్రీకాంత్, మల్లేష్, ఈఓ మురళీకృష్ణ, పూజరులు వీరేశం ,కుమర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 7)ః మనికొండ మున్సిపల్‌లోని నూతనంగా పదవి భాద్యతలు చెపట్టిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ని బిజెపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో నాయకులతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రీ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన, కో అప్షన్ మెంబర్ సిద్దప్ప, లక్ష్మీ, నాయకులు శంకర్‌సింగ్, వేణు, నరసయ్య చారి, శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, బి. శివ, అనితదేవి, వినోద్, రాజేశ్, ఆనంద్‌రావు, బి.నరేందర్, దిలీప్ కక్కడ, మనోజ్, మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ యాదగిరి,షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్07):జల్ పల్లి మున్సిపల్ పరిధి 16వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో 40 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి.జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి,జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ గురువారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ పరిధి 16వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో 40 లక్షల హెచ్‌ఎండిఏ నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభించామని అన్నారు.ఇందులో డ్రైనేజీ,సిసి రోడ్డు పనులు ఉండగా,ప్రజల కోరిక మేరకు ఈ నిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్,యంజల నరసింహ,కే వెంకటేష్, చింతకింది నవీన్ గౌడ్, నవాజ్, సలీం, బస్తీ వాసులు సురేష్, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపు నిర్వాహణ చేతకాకపోతే రాజీనామ చేయండి

శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 070 : గురువారం నాడు శంషాబాద్ పరిధిలో పౌరసరఫాల శాఖ ఎన్ఫోర్మేంట్ డీటి మాచన రఘునందన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు... ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్టాత్మకమైంది చులకనగా చేసేవిధంగా ఎవ్వరూ మాట్లాడకూడదన్నారు. కొందరు డీలర్లు రేషన్ కోసం వచ్చిన వారిని కరువుగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించడంపై ఫిర్యాదులు వస్తున్నాయి విరిపై కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు. డిలర్లు ప్రతిఒక్కరితో బాధ్యతగా ప్రవర్తించాలి మా దుకాణం మా ఇష్టం అని ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు చౌకదుకాణం నడపడం చేతకాకపోతే రాజీనామాలు చెయెచ్చని కటినంగా హెచ్చరించారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో...
# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 07)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ గౌతం పొట్రూ సూచన మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఎం. క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి సమావేశపు మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ప్రముఖులు మాట్లాడుతూ... మహిళలకు ఉండే హక్కులు విద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ దేశంలో మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించెందుకు మరియు వారికి తగిన రక్షణ కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి జెఎల్‌బి హరిప్రియ, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్: టి. రఘునాథస్వామి, జిల్లా విద్య శాఖ అధికారిణి విజయ కుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు,సి డబ్ల్యూ సి మెంబర్స్, సీడీపీఓ లు, సూపర్వైసర్, మహిళ ఉద్యోగుల, మేడ్చల్ మల్కాజిరి జిల్లాకి ఎన్నికయినా ఐదవ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ శైలజ, టీఎస్సిపిసిఆర్ సభ్యులు రాగజ్యోతి, దమ్మాయి గూడ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్, షామీర్పేట జెడ్‌పిటిసి అనిత, ఘటకేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎల్ సరిత,ఎంపీపీ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా జిల్లా సంక్షేమ అధికారి ఎం. క్రిష్ణా రెడ్డి మహిళా దినోత్సవ సంతకాల సేకరణ ప్రారంభించారు. అనంతరం మహిళలు ఆర్థికంగా మరియు సామాజికంగా సాధికారత సాధించాలని మరియు అన్నీ అవకాశాలని అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన మహిళ ఉద్యోగినిలకు బహుమతులు ప్రదానం మరియు మహిళ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకుబహుమతులు అందజేశారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 07)ః కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే క్రమంలో పార్టీ పలు అనుభంద సంఘాల పూర్తి స్థాయి కార్యవర్గాలను క్షేత్ర స్థాయిలోనియమిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపద్యాన్ని పురష్కరించుకుని గురువారం పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్ నేతృత్వంలో మహిళావిభాగం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేసి వారి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశ పెడుతున్న ప్రజాసం క్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేవిధంగా పార్టీ కార్యకర్తలు కృషిచేమాలని కోరారు. పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ కార్యవర్గంలో నియమితులైన కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా శారధ గౌడ్, ఉపాధ్యక్షురాలిగా అరుణ, ప్రధాణ కార్యదర్శిగా నందిత గౌడ్, కోశాధికారిగా దివ్య తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్, సురెందర్ రెడ్డి. కవిడె కుమార్ ఎండి మజార్ నాగరాజు, సదర్శన్ రెడ్డి.శరత్ గౌడ్, కపిల్. దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల నుండి మహిళలకు విద్య, నైతిక మార్గదర్శకత్వం అవసరం

- **వికారాబాద్ జిల్లా నుండి మొట్ట మొదటి డాక్టరేట్ పొందిన ముస్లిం మహిళ డాక్టర్ మునీర్ సుల్తానా**



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి07)ః : తల్లిదండ్రుల నుండి విద్య, నైతిక మార్గదర్శకత్వం మహిళలకు నైతిక సలహాల పట్ల ఉత్తమ రక్షణను అందిస్తాయని వికారాబాద్ జిల్లా నుండి మొదటి ముస్లిం మహిళ అయిన డాక్టరేట్ పొందిన డాక్టర్ మునీర్ సుల్తానా చెప్పారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తాను వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లోని టిబి శానిటోరియంలో రిటైర్డ్ హెల్త్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన దివంగత అబ్దుల్ వహీద్ కుమార్తెనని చెప్పారు. బెదిరింపులు, లైంగిక వేధింపులు, భావోద్వేగ దుర్వినియోగం, అత్యాచారం, అపహరణ, కిడ్నాప్, హత్య మొదలైన వాటితో సహా మహిళలపై నేరపూరిత హింస నుండి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల హక్కులకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించాలని, వేధింపులు, ద్వేషపూరిత ప్రసంగాలు ఇతర హానికరమైన విషయాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై హింస, వేధింపులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా వెళ్లేందుకు పోలీసులు కృషి చేయాలని కోరారు. విద్యలో లింగ-ప్రతిస్పందనను అవలంభించడం వల్ల మహిళలు, బాలికలు వారి హక్కులపై అవగాహన పెంచాలన్నారు. సత్ప్రవర్తన, మంచి దృక్పథం కలిగిన మహిళలే తన ఇంట్లోనే కాకుండా మొత్తం సమాజానికి నిజమైన వాస్తుశిల్పి అని ఆమె అన్నారు. వినూత్న పరిష్కారాలకు నాయకత్వం వహించడానికి లింగ సమానత్వానికి మద్దతు ఇచ్చే మహిళల అవసరాలను తీర్చే విజయాల సంభావ్యతను పెంచడానికి గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రక్షణను అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆమె ఈ సందర్భంగా అభ్యర్థించారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం



**ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 07)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోమహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీ వారి ఆధ్వర్యంలో మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను గురువారం మేయర్ జక్క వెంకట్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం పరమశివుడికి ప్రీతికరమైనమాసమని,పవిత్ర శైవక్షేత్రాలైన ద్వాదశ జ్యోతిర్లింగాల్లో భక్తులు ఒక్కటైనాదర్శించు కోవాలనుకుంటారని దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రధాన శైవక్షేత్రాలలోని శివలింగాలను ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని,భక్తులు జ్యోతిర్లింగాలను సందర్శించి పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని అన్నారు.

## ఉద్యానవనాలు ఉల్లాసాలకి నిలయాలు



**లక్ష్మీ నగర్ హుడా పార్కును ప్రారంభించిన మేయర్ సామల బుచ్చిరెడ్డి**

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 07)ః ఉద్యానవనాలు ప్రజల ఉల్లాసానికి నిలయాలుగా మారాయని బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం నగర పాలక సంస్థ పరిధిలోని లక్ష్మీ నగర్ లో ఇటీవల హెచ్‌ఎండిఏ 40 లక్షల నిధులతో అభివృద్ధి చేయబడిన పార్కును మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ ను అందంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు పార్క్ ను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. పిల్లలు ఆడుకునేలా, చక్కటి పచ్చదనంతో మీ ముందుకు తెచ్చామని అలాగే వాటిని కాపాడవలసిన భాద్యత ప్రజలపై ఎంతైన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కమిషనర్ రామలింగం, హెచ్‌ఎండిఏ అధికారులు, కార్పొరేటర్లు సీసా వెంకటేష్ గౌడ్, భూక్య సుమన్ నాయక్, లతా రామచంద్రారెడ్డి, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి, చీరాల నరసింహ, సామల పవన్ రెడ్డి మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## నిల్వ ఉంచిన ఇసుక డంపు సీజ్



**ఇసుక డంపును సీజ్ చేస్తున్న అధికారులు.**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 07)ఃకుల్కచర్ల మండలం పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వఉంచిన భారీ ఇసుక డంప్ సీజ్ చేశారు. ఇసుక డంపు భారీగా ఉందని ఎమ్మార్వో కి సమాచారం రాగా ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఐతో కలిసి ఇసుక డంపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ... ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించిన, నిల్వచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శివాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- **ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కలిసిన మండల వీరశైవ లింగాయత్ నాయకులు**



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న వీరశైవ లింగాయత్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 07)ః వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కుల్కచర్ల మండల అధ్యక్షుడు చంద్రయ్య ఆధ్వర్యంలో గురువారం పరిగి శాసనసభ్యుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ శివాలయ ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదలకు,అదే విధంగా ఆలయం ఎదురుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వరకు సిసి రోడ్డును కూడా వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగడి శివరాజ్, అర్.రవిచందర్, బద్రిగారి చంద్ర శేఖర్, గుండుమళ్ళ రాజేశ్వర్, సుంకరి వినోద్ కుమార్, సంగప్ప, వీరేశ్, ఎంపిటిసి సిహెచ్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం, సీఐటీయూ విశిష్టతలపై క్లాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 07) : దేశంలో, రాష్ట్రంలో మహిళలపై నిత్యం లైంగిక దాడులు, అవమానాలు, హత్యలు, ప్రేమ దాడులు పెరిగిపోతున్నాయని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. గురువారం గండిపేట్ మండలం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆరె మైసమ్మ దేవాలయం ఫంక్షన్‌హాల్ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సీఐటీయూ విశిష్టత క్లాసు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ గండిపేట్ మండల కన్వీనర్ డి.ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలు, న్యాయాలు పోలీసు వ్యవస్థ ఉన్న మహిళలకు ఎక్కడ రక్షణ న్యాయం కల్పించడం లేదని, మహిళా సమానత్వం, సాధికారత హక్కుల గురించి ఎన్నికల్లో ఉపన్యాసాల్లో కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం ఇతర పార్టీ నాయకులు మాట్లాడుతున్నారే తప్ప ఆచరణలు మాత్రం వారికి న్యాయం చేయట్లేదన్నారు. వీటితో పాటు సీఐటీయూ ఏర్పడి 54 సంవత్సరాల కాలం అవుతుందన్నారు. కార్యక్రమం అనంతరం బీజేఎంపీ కమిషనర్, సానిటేషన్ అధికారి బండ్లగూడ ఇరువురు హాజరై మహిళా కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, గండిపేట్ మండలం సీఐటీయూ సీని యర్ నాయకులు ఎం.అశోక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి, నల్లగొండ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు సురేష్, జగన్, వెంకటేష్, సుభాష్, తోఫిక్, జగన్, మల్లేష్, నరేందర్, నవీన్, నర్స మ్మ, సురేఖ, దేవి ప్రభావతి, భాగ్య, లత, సురేఖతో పాటు కార్మికులు పాల్గొ న్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 07) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ ఎలక్ట్రిషన్ డిపార్టుమెంట్ ఏడీఈని కలిసి 18 వ వార్డులోని వివిధ సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని శ్రీ సాయికాలనీ వివేకానంద కాలనీ, ఓంనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వీరబ్రహ్మేంద్రస్వామి కాలనీ, కృష్ణ కాలనీలలో ఓల్టేజ్ హెచ్చుతగ్గుల వల్ల ఇళ్లల్లో ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోవడం జరుగుతుందని, దీంతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ అమర్చాలన్నారు. గత కొంత కాలం క్రితం మున్సిపల్ నుంచి కొన్ని పోల్స్ వేయడం జరిగిందన్నారు. వాటికి త్రిఫేస్ కరెంట్ వైరింగ్ అమర్చాలని కోరారు. ఈ మేరకు ఏడీఈ సామరస్యంగా స్పందించి వేసవి రాకముందే కరెంట్ సమస్య లేకుండా చూస్తామని, ప్లేస్ ఉన్న చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ అమర్చుతామని తెలిపారు.

## ఎపిపి రమణగౌడ్‌కి శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 7)ః మణికొండ మున్సిపల్ లోని నార్సింగిలో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎసిపి రమణగౌడ్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ హరికృష్ణారెడ్డిని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు శంకర్, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు వినోద్, యువ మోర్చా ఉపాధ్యక్షుడు నరేందర్, శివకుమార్ తదితరుల పాల్గొన్నారు.

## శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాగభూషణం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 07) : శంషాబాద్ ఆర్జీఐ పోలీస్‌స్టేషన్ ట్రాఫిక్ సంబందించి నూతన ఏసీపీగా నాగభూషణం గురువారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో సూర్యాపేటలో ఎస్పీగా విధులు నిర్వహించి బదిలీలో భాగంగా శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏసీపీగా పనిచేస్తున్న చంద్రశేకర్‌రెడ్డి పార్లమెంటు ఎన్నికల నేపధ్యంలో టీఎస్పీఏకి బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న చంద్రశేకర్‌రెడ్డికి పూలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకులకు పదోన్నతులు

**-చేవెళ్ల మండల అధ్యక్షులు రాజు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 7) ః రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఎస్పీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఎస్పీ నాయకులకు పదోన్నతలు కల్పించారు. గత రెండేళ్ల నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న షాబాద్ మండల అధ్యక్షులుగా ఉన్న మల్లి వెంకటేష్ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా, చేవెళ్ల అధ్యక్షులుగా పనిచేస్తున్న న్యాయవాధి ముకురం కుమార్‌కు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, ఆరు నెలలుగా పార్టీలో కార్యకర్తగా గొప్ప సేవలు అందించిన ముకురం రాజును చేవెళ్ల మండల అధ్యక్షులుగా నియమించి నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పార్టీని మరింత పటిష్టపరుస్తామన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు : కమిషనర్ వాణి రెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్07):జల్ పల్లి మున్సిపాలిటీలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి. గురువారం నాడు జల్ పల్లి పురపాలక సంఘం కార్యాలయానికి జంతు జనన నియంత్రణ విధి కుక్కల నియంత్రణ కొరకు యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూ క్రాస్ సంస్థ ముందుకు రావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ. యాంటీ రేబీస్ టీటా మాత్రమే కుక్కలకు శాయ, సమర్ధవంతంగా రేబీస్ వ్యాధిని నివారించగలదన్నారు. కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా టీకాలు వేయడంతోపాటు సంతాన నియంత్రణ ఆపరేషన్ జరిగిన కుక్కలు కుక్కల జాతి సంఖ్యను తగ్గిస్తాయని, దీనివలన కుక్క కాట్లు తగ్గుతాయని పేర్కొన్నారు. వీధి కుక్కల దాడి ఎక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో రేబిస్ వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందస్తుగానే కుక్కలకు టీకాలు వేయడం ద్వారా రేబిస్ వ్యాధిని నియంత్రించవచ్చు అన్నారు.జల్ పల్లి మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల వల్ల ఎటువంటి సమస్యలు ఉన్న వార్డ్ కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుదర్శన్,అసిస్టెంట్ ఇంజనీర్, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్,బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు పూర్తి

**-క్యూ పద్ధతి పాటించి స్వామివారిని దర్శించుకోవాలి**

**-ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు -చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 7) ః

మహాశివరాత్రి జాతర సందర్భంగా చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దేవాదాయ శాఖ, చేవెళ్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. దేవాలయంకు వచ్చే భక్తులు సమన్వయంతో క్యూ పద్దతి పాటించి దర్శనం చేసుకోవాలని సూచించారు. దేవాలయం పరిసరాల ప్రాంతాలు, రోడ్లపై వాహనాలను నిలిపి గుడికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగించవద్దన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే అందుబాటులో ఉన్న పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. దేవాలయంకు వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని, దొంగలు ఉంటారని తెలిపారు.

## సరసమైన ధరలకు డ్రీమ్ హెూం విల్లా

**వెంచర్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఛైర్మన్, ఎండి**




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 7): నూతనంగా విస్తరించిన వెంచర్‌లో అచంచలమైన ప్రేరణతో ప్రజయ్ ప్రీమియం విల్లా ప్లాట్లను సిద్దం చేస్తున్నట్లు ప్రజయ్ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీలో ప్రజయ్ ఇంజనీర్ సంస్థ వారు విస్తరించిన ప్రజయ్ వర్జిన్ కౌంటి నూతన వెంచర్ బ్రోచర్‌ను ఛైర్మన్ విజయ్‌సేన్,మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్‌రెడ్డిలు ఆరిష్కరించారు.ఈ సందర్భంగా ఎండి రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో వినియోగదారులకు అందుబాటులో ,అనుకూలంగా 14.5 ఎకారల విస్తీర్ణంలో వెంచరు విస్తరించిఅచంనాలకు మించి సరసమైన ధరలకు డ్రీమ్ హోం, విల్లా ప్లాటను కలలను తమ సంస్థ నిజం చేస్తుదని తెలిపారు.వినియోగాదారులకు సంతృప్తి పరుచేందుకై తమ సంస్థ ప్రేరణతో విల్లాల కోసం అన్ని హంగులతో వెంచరును అభివృద్ది చేస్తుందని అన్నారు.కమ్యూనిటీలను నిర్మించేదుకై తమ ప్రజయ్ సంస్థ నిజం చేయయున్నదని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజయ్ ఇంచనీర్ సంస్థ టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్,డైరెక్టర్ సరోజినీ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాస నైపుణ్యానికి కృషి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 07): విద్యార్థులలో అభ్యాసనానికి సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ది చేయడానికి లార్డ్స్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప తెలిపారు.ఎంఎంసిలోని ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో లార్డ్స్ విద్యావాణి పాఠశాలలు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గురువారం క్రీడోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా విద్య నేర్చుకునే విద్యార్థులు భవిష్యత్తులో మంచి ప్రావీణ్యం గల పౌరులుగా తయారు అవుతారని పేర్కొన్నారు. క్రీడోభ్యాసనం పై విద్యార్థుల తల్లిదండ్రులు మంచి స్పందన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి డీన్ సతీష్ కుమార్ ప్రిన్సిపల్ కిషన్రావు క్రీడా ప్రతినిధులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి?

**● సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో సమావేశం ● మామతోనే అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి...! ● మల్లారెడ్డి పార్టీలో చేరితే పార్టీ కండువా మోసిన కార్యకర్తల దారెటు...? ● ముఖ్యమంత్రిని దుర్భాషలాడిన మలారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తారా..? ● తన ఆస్తులను, కొడుకు ఎంపీ టికెట్ కోసమేనా ఈ ప్రయత్నం...? ● ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీని చీలుస్తాం అని సవాల్ విసిరిన కేసీఆర్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 7) :తెలంగాణ రాష్ట్ర మాజీ కార్మిక శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారా...! అనే మాటలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో గురువారం సమావేశమై తన రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీలో కొనసాగించాలని ప్రతిపాదించినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడైన వేం నరేందర్ రెడ్డితో భేటీ కావడం కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి మల్లారెడ్డి చేరుతారనే పుకార్లు షికార్లు కావని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కొద్దిరోజుల వ్యవధిలో మాజీ మంత్రి మల్లారెడ్డి విద్యాసంస్థలలో నిర్మించిన అక్రమ కట్టడాలను, మల్లారెడ్డి అల్లుడైన మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యాసంస్థలలో నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేస్తుండడంతో తమ ఆస్తులను కాపాడుకోవడం కోసమే మామ, అల్లుళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

**మల్లారెడ్డి పార్టీలో చేరితే పార్టీ కండువా మోసిన కార్యకర్తల దారెటు...?**
గత ఎన్నికలలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఓటమి కోసం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిత్యం పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ దారేటని పలువురు సందిగ్ధంలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో తన అనుచరులకు సముచిత స్థానం కల్పిస్తాడని, గతంలో తన కోసం పనిచేసిన ముఖ్య అనుచరులకే ప్రాధాన్యత కల్పిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన తమ పరిస్థితి ఏందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ముఖ్యమంత్రిని దుర్భాషలాడిన మలారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తారా..? :**
గతంలో పలుమార్లు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అనేకమార్లు దూషించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలవడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో




లేకపోవడంతో తగిన ప్రాధాన్యత తగ్గడంతో పాటు తన, అల్లుని ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంలోనే కాంగ్రెస్ పార్టీలో కలుస్తారని దానికి సీఎంను సైతం ఒప్పించాలని విశ్వ ప్రయత్నాలు జరుగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందేనన్న డైలమాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**తన, అల్లుడు ఆస్తులను, కొడుకు ఎంపీ టికెట్ కోసమేనా ఈ ప్రయత్నం...? :**
మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి శాసనసభ్యులుగా గెలుపొందిన చామకూర మల్లారెడ్డి అల్లుడు పలు విద్యాసంస్థల అధినేత మర్రి రాజశేఖర్ రెడ్డి ఆస్తులను కాపాడుకోవడంతో పాటు మల్లారెడ్డి కుమారుడు డాక్టర్ భద్రారెడ్డిని దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపునుంచి పోటీ చేయించడానికి టికెట్ ఆశించడం కోసం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో చేరాలని భావించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీవ్రమైన ప్రతీకార దాడులు జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గంలో ప్రధాన సభ్యులలో ఒకరైన మల్లారెడ్డిని చేర్చుకుంటారా...? లేదా...? అని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.


**ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీని చీలుస్తాం అని సవాల్ విసిరిన కేసీఆర్ :**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ మధ్యకాలంలో మాట్లాడుతూ ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీని చీలుస్తామని సవాలు విసురగా అదే సవాల్ ను ఛాలెంజ్ గా తీసుకున్న రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసేలా గత ప్రభుత్వంలో జరిగిన అన్ని అవినీతి, అక్రమాలపై విచారణ చేస్తూ కేసీఆర్ ను సైతం జైలుకు పంపేలా చర్యలు ఊపందుకున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పకనే చెపుతున్నారు.

## మాస్ కాపింగ్‌కు పాల్పడిన
# 9మంది విద్యార్థులు డీబార్


నోడల్ అధికారి శంకర్.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (మార్చి 07)ః ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో భాగంగా గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకా నంద, రామలింగేశ్వర రెండు పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీ చేస్తున్న 9 మంది విద్యార్థులను తెలంగాణ ఇంటర్ బోర్డు పరిశీలకులు డీబార్ చేసినట్టు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపా రు. అయితే జనరల్ కోర్సులలో 5124 మంది విద్యార్థులకు గాను 5016 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్సులలో 1273 మంది విద్యార్థులకు గాను 1228 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.

## అయోధ్యలో రామ మందిర
# కళ ఉత్సవాలకు ఆహ్వానము



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 7): అయోధ్యలో ఈ నెల 18,19,20 తేదీల్లో జరిగే శ్రీ బలరామ కళా మహోత్సవ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని చిట్ల పల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు ఆర్.ప్రకాష్ కు ఆహ్వానం అందించారు. మినిస్ట్రీ కల్చరల్ డిపార్ట్మెంట్సెంట్రల్ వారి ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకాష్ ను తెలంగాణ కల్చరల్ టీం లీడర్ గా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీ రామ మందిర మహోత్సవం లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతముగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 రాష్టాల కళాకారులు పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున అయోధ్యలో జరిగే కార్యక్రమానికి 15 మంది సభ్యులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిట్లపల్లి గ్రామస్తులు, పలువురు యువకులు ప్రకాష్ ను అభినందించారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి : తోటకూర వజ్రేష్ యాదవ్

## కాంగ్రెస్ పార్టీలోకి మల్లారెడ్డిని రానివ్వం : నక్క ప్రభాకర్ గౌడ్

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 7) :గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయలో ఈ నెల 9న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించే గేట్ వే ఐటీ పార్క్ శంకుస్థాపన అనంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రాష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పదిమంది చొప్పున నాయకులను 50 వేల మందికి తగ్గకుండా సభకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గ సభ్యులు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 90 రోజుల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వబోమని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఎఫ్.టి.ఎల్, ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ కబ్జా పెట్టావో ప్రభుత్వానికి అప్పగిస్తే అప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునే అంశంపై ఆలోచిస్తామని ఎద్దేవా చేశారు. మల్లారెడ్డి అనే వ్యక్తి భూ కబ్జా కోరని అలాంటి



వ్యక్తికి సీఎం రేవంత్ రెడ్డి సైతం సహకరించాడని తెలియజేశారు. మల్లారెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చే ప్రసక్తి లేదని వస్తే తరిమి తరిమి కొడతామని కార్యకర్తలు అలాంటి వ్యక్తి గురించి ఆలోచించవద్దని సూచించారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు కబ్జా పెట్టారో వాటన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేంత వరకు విడిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు గోమారం బాల్ రెడ్డి, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, షహీన్ పాషా, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### జిల్లా సమైక్య కోశాధికారి సురని నిర్మల



వికారాబాద్, మేజర్న్యూస్ (మార్చి 07)ః నేడు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, మహిళా సంఘాల సభ్యులు మహిళా ధినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని జిల్లా సమైక్య కోశాధికారి సురని నిర్మల తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం పట్ల తమకు చాలా సంతోషంగా ఉందని కోట్‌పల్లి మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా కోశాధికారి సురని నిర్మల పేర్కొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు



**బి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 7) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం స్వయం సహాయక సంఘాలతో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని మేడ్చల్ మండలంలో గల కండ్లకోయలో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి పకడ్బందీగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కండ్లకోయలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అడిషనల్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఆర్డీఓ పీడీ, మెప్మా , ఆర్ అండ్ బీ, ఫైర్, ఆరోగ్య శాఖ, వైద్య శాఖ, సివిల్ సప్లై, హార్టీ కల్చర్, ట్రాఫిక్, పోలీస్, జలమండలి, సమాచార తదితర శాఖల అధికారులు తమకు



కేటాయించిన పనులను ఎలాంటి లోపాలు లేకుండా నిర్ణిత సమయంలో పూర్తి చేసి స్టాళ్లను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ దిలీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ సాంబశివ రావు, ఆర్.అండ్.బి అధికారి శ్రీనివాస్ మూర్తి , మెప్మా అనిల్ కుమార్, సివిల్ సప్లయ్ అధికారి విజయ లక్ష్మి, హార్టీ కల్చర్ అధికారి నీరజ, సమాచార శాఖ అధికారులు అరుంధతి, నాగాంజలి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# సునీత రెడ్డి గెలుపుకోసం అందరం కృషి చేద్దాం

● గెలుపు ఒకే మెజారిటీని సాధిద్దాం ● ఎమ్మెల్యేలు వెల్లడి



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.



సమావేశంలో మాట్లాడుతున్న సునీత రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 07)ః చేవెళ్ల ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారిలో దిగబోతున్న వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం అని తాండూరు, పరిగి ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం నాడు తాండూరు పట్టణ సమీపంలోని కందనెల్లి దగ్గరగల జీపీఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులు గా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉన్నారని,ఇందులో ముఖంగా కొడంగల్ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి,స్పీకర్‌గా వికారాబాద్‌కు చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారని ఆయన తెలిపారు. వారి అండదండలతో జిల్లా మునుముందు అన్ని రంగాలలో అభివృద్ధి చెంద నున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాండూరు మీదుగా రెండు జాతీయ రహదారులు వస్తున్నాయి అని మూడు నెలలలోనే చేవెళ్ల పార్లమెంట్ లో 107 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు. జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తమ కుటుంబంకు ఎంతో అన్యాయం చేసిందని,ఎన్నో అవమానాలకు గురయ్యామని ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఎక్కువ నిధులు తాండూరు నియోజకవర్గానికి ఇచ్చానని ఆమె గుర్తుచేశారు. ఆ పార్టీ నుంచి ఈ పార్టీ నుంచి వచ్చిన వారు అని ఎలాంటి విభేదాలు పెట్టుకోవద్దని, అందరూ కలిసిమెలిసి పని చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని, ఇందులో ఎవరు దిగులు చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. తాండూరు మినీ దుబాయ్ లాంటిదని ముఖ్యమంత్రి సహకారంతో తాండూరును అభివృద్ధి పరుద్దామని ఆమె కోరారు.తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే సీఎం కు బలం మరింత పెరుగుతుందని, అందుకుగాను ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలని సునీత రెడ్డి కోరారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం నుంచి యబ్భై వేళా మెజారిటీని సాధిద్దాం అని ఆయన అన్నారు. ఎంత మెజారిటీని సాధిస్తే అంత అభివృద్ధి పనులను రబట్టుకోవచ్చునని ఆయన తెలిపారు. కొత్త-పాత నాయకులు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. కొత్త వారిని పార్టీలోకి తీసుకుంటే గ్రామ కమిటీలు, మండల కమిటీల వారిని సంప్రదించి పార్టీలోకి తీసుకుంటా మని ఆయన అన్నారు. సమావేశం ప్రారంభంలో పలువురు నేతలు,కార్యకర్తలు తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. పదేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నామని, ఇప్పుడు కొత్తగా బీఆర్ఎస్ పార్టీ నుంచి చాలా మంది వస్తున్నారని, వారి పెత్తనంను సాగనివ్వం అని వారు అన్నారు.కష్టపడ్డది మేము అయితే సుఖం పొందడానికి ఇప్పుడు వారు వస్తున్నారా అని పలువురు స్టేజ్ పైకి ఎక్కి స్పీచ్ ఇస్తూ నిలదీశారు. కొత్తవారికి అవకాశం ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వవద్దని వారు పేర్కొన్నారు. ఇతర పార్టీల నుండి రావడానికి కొందరు అన్ని వదులుకున్నా రని హేళన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ధారసింగ్,రఘువీరా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, పార్టీ నేతలు: శ్రీనివాస్ రెడ్డి, రవిగౌడ్, రాకేష్, మైపాల్ రెడ్డి, సురేందర్, అబ్దుల్ రావూఫ్, అజయ్ ప్రసాద్, ఉత్తమ్ చంద్, జనార్దన్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు: శోభారాణి తోపాటు వివిధ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు అబీబ్ లాల, నర్సిరెడ్డి, నాగప్ప, నర్సింహులు, గోపాల్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జిల్లాలో 60శాతం సిసి రోడ్ల పనులు పూర్తి

● మిగిలిన 40శాతం పనులను త్వరగా పూర్తి చేయాలి

● టెలికాన్ఫరెన్సులో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి07)ః జిల్లాలో జరిగే సిసి రోడ్ల అభివృద్ధి పనులు ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తి చేసుకున్నామని, మిగతా 40 % శాతం పనులు కూడా పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడుతూ... జిల్లాలో జరిగే సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయిన వాటికీ ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని,ఎట్టి పరిస్టితిలో ఆగకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామ పరిధిలో జరిగే ఉపాధి హామీ పనులు పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు,డి ఇ లు,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 07): రైతులు తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్.రేవతి తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోని ముచ్చర్ల, కొత్తగూడ, దెబ్బడగూడ గ్రామాలలో గురువారం ఆవులు, గేదెలకు గాలికుంటు టీకాలు వేశారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వాతావరణ మార్పువల్ల గాలికుంటూ వ్యాధి సంభవిస్తుందని, ఈ వ్యాధి సోకితే పశువులకు మూతిలో పుండ్లు , కాళ్ళుతో కడవలేకపోవడం జరుగుతుందన్నారు. అలాగే మేత సరిగా మేయక, నోటి నుండి జొల్లు కారడం మొదలైనా లక్షణాలు కన్పిస్తాయని వివరించారు. రైతులు తమ పశువులకు టీకాలు వేయించాలని రాధిక సూచించారు. మూడు గ్రామాలలో 218 గేదెలు, 112 ఆవులకు టీకాలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది జంగయ్య, అప్సర్, మాధవి, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల పరిరక్షణకు సిసి కెమరాలు ఎంతో దోహద పడతాయి

● డా. బానావత్ భీమ్లాల్‌నాయక్ ●ఆర్లకుంటతాండాలో సిసి కెమరాల ప్రారంభం




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 07) : ప్రజల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సిసికెమరాలు ఎంతో దోహద పడతాయని బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ భీమ్లాల్‌నాయక్ అన్నారు. మండల పరిదిలోని గడ్డమీదితాండా గ్రామ పంచాయతీ ఆర్లకుంటతాండాలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, ఏస్సై సితారాంరెడ్డి, గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆర్లకుంటతాండా గ్రామానికి చెందిన డాక్టర్ బానావత్ భీమ్లాల్‌నాయక్ తన తండ్రి కీర్తీశేషులు బానావత్ చంద్రునాయక్ పేరుపై బానావత్ చారిటబుల్ ట్రస్టును ప్రారంభించి గ్రామానికి తన వంతు సహకారంగా బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు ద్వారు 1లక్ష లక్ష్య రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏఎస్సై సితారాంరెడ్డి మాట్లాడుతూ నేరాలు, అసాంగీక కార్యక్రమాలను నియంత్రించడానికి ప్రతి గ్రామంలో సిసి కెమరాలను ఏర్పాటు చేసినట్లైతే నేరాలను నియంత్రించడానికి పోలీస్ శాఖకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌భీమ్లాల్‌నాయక్, మాజీ సర్పంచ్ ఈశ్వర్‌నాయక్, ఏఎస్సై సితారాంరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాములునాయక్, శ్రీరామ్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ మండల అద్యాక్షులు రమేష్‌నాయక్, దాశ్యనాయక్, మాజీ వార్డు సభ్యులు రమేష్‌నాయక్, భీమ్‌లాల్, చక్రి, బాలకృష్ణ, శ్రీనునాయక్, పంతునాయక్, పాండునాయక్, ధఃరతం, బిచ్య, తదితరులు పాల్గోన్నారు

## శిఖర ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 07) : శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట శికర ద్వజస్థంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆంజనేయులు గౌడ్ ఆద్వర్యంలో విధ్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా మల్లికారుజన స్వామీ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా నిర్వమించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు... ఈ కార్యక్రమంలో నమన బాగస్వాములను చేసినందుకు ఆనందగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తుల్జా, వైస్ఎంపీపీ నీలంమోహన్ నాయక్, జడ్పీటీసీ తన్వీరాజు, బీఆరెస్ మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యాచారంలో ధరణి మీసేవ కేంద్రంపై చర్యలు తీసుకోవాలి

- మీ సేవలో.. పేద ప్రజల పనులు చేయరా - మీసేవ ఉన్నది... రాజకీయ నాయకులు.. రియల్ వ్యాపారులకేనా

- రెవిన్యూ అధికారులు స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం - మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ ఆరోపణ



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 07) యాచారం మండల కేంద్రంలో ధరణి పోర్టల్ గా మారిందని... మీసేవ కేంద్రంపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ బండిమీద కృాఎష్ణ. ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... యాచారం లో మీసేవ యజమాని మహేష్ మీసేవ చేయాల్సిన పనులు చేయడం లేదని ఆరోపించారు. ప్రజలకు కావలసిన కులం. ఆదాయం. బర్త్ సర్టిఫికెట్ ఇలాంటి పనులు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. మీసేవ కేంద్రం రాజకీయ నాయకులకు. రియల్ వ్యాపారులకే అడ్డగా మారిందని అన్నారు. ప్రజల అవసరాలకు మీ సేవలు ఉన్నాయని.. రియల్ వ్యాపారులకు కాదని ఆయన ఆరోపించారు. కొంతమంది మీసేవ నిర్వాహకునికి తొత్తుగా మారి.. రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నారని ఆయన మండిపడ్డారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవినీతి పాల్పడితే రెవిన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చర్యలు తీసుకొని ఎడల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా క్రమబద్ధీకరించాలి

- జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 07): ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా క్రమబద్ధీకరించాలని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో స్థానిక ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని మాయ మాటలు చెప్పి నేడు అమలు చేయడంలో విస్మరించిందని వాపోయారు. పేద మధ్యతరగతి ప్రజల నుండి 20వేల కోట్ల రూపాయలు వసూలు చేయాలనే ప్రయత్నాన్ని తక్షణమే విరమించాలని ప్రభుత్వానికి సూచించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పై స్పందించకుంటే పేద ప్రజల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ క్రుపేష్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, రమేష్ గౌడ్, నాయకులు మహేష్ గౌడ్, కిషన్ గౌడ్, ముత్యాల చిన్న, కొప్పు జంగయ్య ,కాలే గణేష్ ,పొన్నాల జగదీష్ ,వేణుగోపాలరావు, చిందం రఘుపతి ,నిట్టు జగదీష్ ,మంద సురేష్ ,జెర్కొని రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒబేదుల్లా కొత్వాల్‌ను సన్మానించిన నేతలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ మార్చి 7 : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్ హైదరాబాద్ లో ప్రమాణ స్వీకారం సందర్భంగా నాగర్ కర్నూల్ డిసిసి ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వర్రపసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరై ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి పూల బొకే అందజేశారు. అనంతరం ఆయనకు శుభాకాక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి :శిరీషరాఘవేంద్ర





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 07) : మహిళా దినోత్సవం సందర్భంగా జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ మామిడిపల్లి జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠవాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 సంవతంసరాల నుండి 16 వరకు వయస్సుగల అమ్మాయిల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సురిండెంట్ శిరీషరాఘువేంద్ర ముఖ్యఅతిధిగా మాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆమె బాలికలనుద్దేశించి మాట్లాడుతు... ఈ వయసుసలో వున్న బాలికలు ఋతు, ఆరోగ్య, పరిశుభ్రత, ప్రాముఖ్యతపై శ్రద్ధ వహించాలన్నారు. కౌమార బాలికల ఋతుక్రమ ఆరోగ్య, వ్యక్తిగత భద్రత, పోషకాహాక ప్రోత్సహించడంలో వరలక్ష్మీ ఫౌండేషన్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. విధ్యార్ధుల శ్రేయస్సుకు నిరంతరం పనిచేస్తున్న మామిడిపల్లి జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బందిని వరలక్ష్మీ ఫౌండేషన్ సభ్యులను సత్కరించారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి సుష్మమహేందర్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 07) అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సన్‌రైజ్ ఆస్పిటల్‌లో మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమే మహిళలనుద్ధేశించి మాట్లాడుతు... మమహిలలు అన్నిరంగాలో అభివృద్ధి చెందుతు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లిలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి పర్యటన

-ఉపాధి హామీ పనులను పరిశీలన - గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 07): మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో యాచారం నరేందర్ రెడ్డి అకస్మాత్తుగా పర్యటించారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలు ఎంపీడీవోతో తెలిపారు. ఎండ ఎక్కువగా ఉండటం వలన భూమి లోతు దిగడం లేదని పలువురు కూలీలు తెలిపారు. రోజుకు 100 నుండి 150 రూపాయలు రేటు వస్తుంది అన్నారు. ప్రతికూలికి రోజులు పెంచి. కూలి పెంచాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఎండలు తీవ్రంగా ఉండడం వలన కనీసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.నల్లవెల్లి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. అధికారుల పాలనలో గ్రామ అభివృాఎద్ధి పై దృాఎష్టి సారించాలని సెక్రటరీ కి వివరించారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలన్నారు. కొత్తగా మంజూరైన సీసీ రోడ్లను సక్రమంగా నిర్మాణం చేసేటట్లు చూడాలన్నారు. డంపింగ్ యార్డ్ . పల్లె ప్రకృాఎతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ. ఏపీవో లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది : ఎంపీపీ అనిత విజయ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ మార్చి 7 : ఆమనగల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 18 సంవత్సరాలుగా ఆఫీస్ సబార్డినెట్ గా విధులు నిర్వహిస్తున్న రాములు పదోన్నతి పొంది రికార్డ్ అసిస్టెంట్ గా బదిలీపైవెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని మండల ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనిత విజయ్, ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్ లు మాట్లాడుతూ. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. అనంతరం రాములను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్ నాయక్, పంచాయతీ రాజ్ ఏ. ఈ కృాఎష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 07): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుర్ర గోపాలకృష్ణ అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మండలం గ్రామం లో ఆర్టీసీ కాలనీకి చెందిన భవిత నాగరాజు (35)దంపతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్పేట్ సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాలు... కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం సింగరాయపల్లి గూడెం నివాసుడైన కుర్ర గోపాలకృష్ణ(36) డ్రైవర్ ఎరుకల కులానికి చెందిన రెండో తారీనా దాదాపు 1: 30 నిమిషాలకు తన పెద్ద నాన్న కొడుకు కుర్ర రాజుతో కలిసి డీసీఎం పండ్లు బండిలో వచ్చి కార్తికేయ హోటల్ బాలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద అన్లోడ్ అవుతుండగా కుర్ర గోపాలకృష్ణ ఎవరికి చెప్పకుండా ఎక్కడికి వెళ్లిపోయినాడు అని తన మొబైలు డీసీఎం లోనే పెట్టినాడని ఇన్ని రోజులు ఎదురు చూసి తెలిసిన వారిని బంధుమిత్రులను అడిగి చుట్టుపక్క ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించలేదుని తెలిపారు. గోపాలకృష్ణ అదృష్టమైనప్పుడు తెలుపు రంగు పెయింట్ బ్లూ కలర్ టీ షర్ట్ ధరించారని ఎత్తు దాదాపు 5 అడుగుల ఐదు ఇంచులు ఎవరికైనా తప్పిపోయిన వ్యక్తి గురించి ఏదైనా సమాచారం తెలిసినచో 8712662303,8712662646 లకు సంప్రదించాలని, మీర్పేట్ సీఐ కాశీ విశ్వనాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.